# రభీ పంట కోత సమయంలో అంచనా ధరలు 2015-2016

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ సెంటర్ (AMIC) వారు ఈ క్రింది రభీ పంటలకు అంచనా ధరలు విడుదల చేశారు.

**మొక్కజొన్న** : నిజామాబాద్ మార్కెట్‌లోని గత 15సం॥ సరాసరి ధరలను ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా మొక్కజొన్న పంట రభీ పంట కోత సమయం నాటికి దాదాపుగా ప్రతి క్వింటాలకు రు. 1,350/- నుండి 1,400/- వరకు వుండవచ్చు.

**వేరుశెనగ** : కర్నూలు మార్కెట్ యొక్క గత 12 సం॥ మోడల్ ధరలు ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ, మార్కెట్ సర్వే ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా వేరుశెనగ పంట కోత సమయములో దాదాపుగా ప్రతి క్వింటాలకు రు. 4,800/- నుండి 5,000/- వరకు వుండవచ్చు.

**ప్రొద్దుతిరుగుడు :** ప్రొద్దుతిరుగుడు విషయానికి వచ్చినట్లు అయితే ఈ పంట గత 18 సం॥ కర్నూలు మార్కెట్‌లో లభ్యమైన ధరల సరళిని ఆధారంగా చేసుకుని చేసిన శాస్త్రీయ విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ఆధారంగా చేసుకొని రభీ కోత సమయానికి ప్రొద్దు తిరుగుడు గింజలు ధరలు జనవరి మరియు ఫిబ్రవరి లో రు. 3,600 నుండి 3,800 వరకు వుండవచ్చు. దీని ప్రకారం రైతులు విత్తే నిర్ణయం తీసుకోగలరు.

**సెనగలు** : కర్నూలు మార్కెట్‌లో గత 12 సం॥ మోడల్ ధరలు సరళి ఆధారంగా శాస్త్రీయ విశ్లేషణ, మార్కెట్ సర్వే మరియు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి రభీ కోత సమయంలో సెనగలు ధరలు ప్రతి క్వింటాలకు దాదాపుగా రు. 3,800/- నుండి రు. 4,100/- వరకు వుండవచ్చు. దీని ప్రకారం రైతులు, విత్తే నిర్ణయం తీసుకోగలరు.